# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


## పంట మార్పిడిపై అవగాహన కల్పించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఖరీఫ్ సాగు పై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 27 ప్రభాతవార్త :** రైతుకు వరి పంట మాత్రమే కాకుండా పంట మార్పిడి పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణాధికారులతో ఖరీఫ్ సాగు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులు వ్యవసాయ రంగంపై రైతులకు ముఖాముఖి ద్వారా అవగాహన కల్పిస్తారని, రైతులకు ఎంతో ఉపయోగపడే రైతు నేస్తం కార్యక్రమాన్ని ఒక ప్రహసనం లాగ కాకుండా గ్రామంలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. రైతులకు తెలియని ఎన్నో వ్యవసాయ సంబంధిత విషయాలను శాస్త్రవేత్తలు ఇతర అనుభవజ్ఞులైన వ్యవసాయదారులు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. ఒక్కో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కనీసం ముగ్గురు రైతులను ఒప్పించి పంట మార్పిడి చేయగలిగితే ఒక్కో పంటకు 300 మంది చొప్పున పంట మార్పిడి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి సహకార సేవా కేంద్రంలో అవసరమైన ఎరువులు నిల్వ ఉండే విధంగా చూసుకోవాలని ఎక్కడైనా తక్కువ ఉంటే వెంటనే ఇండియన్ పెట్టాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపులను తరచుగా తనిఖీలు చేస్తూ ఉండాలని ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్ముతున్నట్లయితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, జూన్ 27 ప్రభాతవార్త :** గత పాలకుల వైఫల్యంతో గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం స్పందించి చేపట్టిన సంక్షేమ పథకాలే భవిష్యత్ తరాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సోపానాలని, సంస్థా గత ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం బల్మూరు మండలం జినుకుంట కనకాల మైసమ్మ సమీపంలో ఉన్న బిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం తదితర అంశాలపై కార్యకర్తల సమావేశంలో వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, నల్లమల్ల వాసి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు వివరించాలని తెలిపారు. అంతకుముందు గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పెన్షన్లపై సామాజిక భద్రతను కల్పించాలి

**గద్వాల టౌన్ జూన్ 27, ప్రభాతవార్త:** పెన్షన్‌లు ప్రజలకు సామాజిక భద్రత కలిగిస్తాయన్న దృష్టితో, వాటి అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్ లో చేయూత పథకంపై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.



కలెక్టర్ సంతోష్

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన పెన్షన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రజావాణిలో పెన్షన్‌పై ఎక్కువ ఫిర్యాదులు రావడంతో, ఈ అంశంపై పూర్తిగా దృష్టి సారించి అన్ని సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాచేల చర్యలు తీసుకోవాలని అన్నారు. చనిపోయిన పింఛనుదారుల వివరాలు సేకరిస్తే వారి స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరుపై పరిశీలన జరిపి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని, ప్రతి పథకంలో వారి భాగస్వామ్యం చాలా అవసరమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా చేపట్టాలిఇందిరమ్మ ఇండ్లు మార్క్అవుట్ నుంచి బేస్‌మెంట్ వరకు ప్రతి దశను వేగవంతంగా, నాణ్యంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి మంగళవారం చీఫ్ సెక్రటరీ ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో గత వారం జిల్లా స్థానం 30వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం 15వ స్థానానికి చేరుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ దశలో మంచి పురోగతి సాధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇక ముందు కూడా సమన్వయంతో పనిచేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, డిపిఒ నాగేంద్రం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొనారు.

## ఉపాధ్యాయుల సమయపాలనపై కలెక్టర్ ఆరా..

**నారాయణ పేట, జూన్ 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, అర్బన్ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9:15 గంటలకు కలెక్టర్ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి ప్రార్థనలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. నిర్ణీత సమయానికి ఎంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చారని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్‌లో మొత్తం ఎంతమంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారని ప్రస్తుతం ఎంతమంది ఉన్నారని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిస్టర్‌ను చూసి ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతోపాటు మరో ఐదుగురు స్టాఫ్ రాలేదని నిర్ధారించారు.



పాఠశాలలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే..

# మెరుగైన రవాణా సౌకర్యం

**రూ.25 కోట్ల 60 లక్షల బిటి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ**

**-ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎంపీ మల్లురవి**



బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో మెరుగైన రవాణా సౌకర్యం మెరుగు పడిందని ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీ మల్లురవిలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోనే గ్రామాలలో అభివృద్ధి అని, గత ప్రభుత్వాలు అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చి గ్రామాలను మరిచి పోయారని వారు ఎద్దేవా చేశారు. కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో రూ.25 కోట్ల 60 లక్షలతో నిర్మించే బిటి రోడ్డుకు జయప్రకాష్ నగర్ నుంచి పోల్కంపల్లి వయ జంగారెడ్డిపల్లి, తిమ్మరాసిపల్లి మీదుగా నూతనంగా నిర్మించే బిటి రోడ్డు పనులకు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీ కృష్ణ, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఆదే విధంగా స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల మధ్య రోడ్ నిర్మాణంతో ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. పని చేసే ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతుకు పెట్టుబడి చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, గిట్టుబాటు ధరలు బోనస్ ధరతో రైతుకు ప్రోత్సాహం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనన్నారు. గ్రామాలలో బిటి రోడ్, అండర్ గ్రౌండ్ కాల్వలు, ప్రతి వాడాలో సిసి రోడ్డు నిర్మాణాలు చేపడుతామన్నారు. అదే విధంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, లింగారెడ్డి, జనార్దన్ రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, గోళి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిర్వాకం వల్లే ప్రభుత్వాసుపత్రికి రోడ్డు లేదు

**జడ్చర్ల ప్రజల కోసమే ప్రభుత్వ భూమి వెనక్కి ఇమ్మని అడుగుతున్నా**

**మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్**





లయన్స్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, జూన్ 27 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జడ్చర్ల ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వాసుపత్రి ప్రధాన మార్గానికి అవరోధం కల్పిస్తూ ఆయన మేనల్లుడు కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. లక్ష్మారెడ్డి కుటుంబీకులు తాము అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని స్వచ్ఛంధంగా వెనక్కి ఇవ్వకపోయినా కోర్టులో కేసు గెలిచి ఆ భూమిలో నుంచి ఆస్పత్రికి మెయిన్ రోడ్ నుంచి రహదారిని నిర్మించి తీరుతామని ధీమా వ్యక్తం చేసారు. జడ్చర్ల కేంద్రంలో నిర్మించిన లయన్స్ సేవా కేంద్రం కొత్త భవన ప్రారంభోత్సవంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మేనల్లుడు అక్రమంగా కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇస్తే మెయిన్ రోడ్ నుంచి ప్రభుత్వాసుపత్రికి నేరుగా రహదారి సౌకర్యం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ 2 ఎకరాల ప్రభుత్వ భూమి లక్ష్మారెడ్డి మేనల్లుడి చేతిలో ఉన్న కారణంగా ఆస్పత్రికి ఎమర్జెన్సీగా వచ్చే అంబులెన్స్ కూడా చుట్టూ తిరిగి గుంతలు నాలాల్లోంచి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. లక్ష్మారెడ్డి మేనల్లుడు, ఆయన సొంత అక్క ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసారని దాన్ని వెనక్కి ఇప్పించాలని తాను కోర్టుకు పోతే లక్ష్మారెడ్డి మేనల్లుడు కోర్టుకు పోయి దానికి సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పిస్తానని చెప్పారని, అయితే ఇది జరిగి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకూ ఆ డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించలేకపోయారని విమర్శించారు. అసైన్డ్ భూమి కొనడం తప్పు అని, దీనిపై తాను నోటీసులు ఇస్తే కోర్టుకు పోయి ఆపడం ఇంకా తప్పు అని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి ప్రభుత్వాసుపత్రిని నాలాలో కట్టించి దానికి రోడ్డు లేకుండా తన మేనల్లుడితో అసైన్డ్ భూమిని కొనుగోలు చేయించారని ఆరోపించారు. లక్ష్మారెడ్డికి నిజంగా జడ్చర్ల ప్రజల మీద ప్రేమ ఉంటే ఆయన పేరు చెప్పి ఆయన మేనల్లుడు అసైన్డ్ భూములను కొనుగోలు చేయడం తప్పు అని చెప్పి ఆ భూములను వెనక్కి ఇప్పించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఇది తాను తన గురించి అడగడం లేదని, కేవలం జడ్చర్ల ప్రజల మేలు గురించి తాను అడుగుతున్నానని స్పష్టం చేసారు. ఒకవేళ ఆ 2 ఎకరాలను లక్ష్మారెడ్డి బంధువులు వెనక్కి ఇవ్వనప్పటికీ తాము ఈ విషయంగా కోర్టులో గెలుస్తామని, ఆ 2 ఎకరాలు వెనక్కి తీసుకొచ్చి మెయిన్ రోడ్ నుంచి ఆస్పత్రికి రోడ్ వేయించి తీరుతామని ధీమా వ్యక్తం చేసారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం చేసారో, తాను ఎమ్మెల్యే అయ్యాక జడ్చర్ల ఏం చేసానో అన్నది ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రసంశనీయమని, సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యా అభివృద్ధి కోసం ట్రిపుల్ ఐటీ కళాశాల, నవోదయ పాఠశాల శాంక్షన్‌లో తన పాత్రను గుర్తు చేశారు. జడ్చర్ల పాత బస్టాండ్ మరమ్మత్తులు చేసి, తిరిగి ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్క్యులర్ సౌకర్యం లేకపోవడం వల్ల బస్సులకు ఇబ్బందులు వస్తున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, అర్హులైన పేదలకే ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీకి ఇప్పటికే మంజూరైన నిధులతో పాటు అదనంగా 15 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు.

# ఇబ్బందులుంటే తెలుపండి

- మెరుగైన వైద్యం అందించేందుకు సర్కారు కృషి
- ఖాళీలు, వసతులు, పరికరాల అవసరాలపై నివేదిక ఇవ్వండి
- జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్, కలెక్టర్
- అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన



ప్రభుత్వ వైద్య కళాశాలలో వసతులను పరిశీలిస్తున్న బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజి మానిటరింగ్ కమిటీరాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంచాలకులు వాసం వెంకటేశ్వర్ రెడ్డి ,కలెక్టర్ విజయేందిర బోయి లుశుక్రవారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను



జనరల్ దవాఖానాలో వసతులను పరిశీలిస్తున్న దృశ్యం

పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్, సెమినార్ లో, తరగతి గదులు, బాలురు, బాలికల హాస్టల్ లు, డైనింగ్ హాల్, కిచెన్ ఇతర విభాగాలను సందర్శించారు. మౌలిక వసతులు పరిశీలించారు వైద్య కళాశాలలో అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల -మిగతా4లో..

### ప్రామాణికం లేకుండా పింఛన్లు

# ఇవ్వడం సరికాదు

**మరణించిన పింఛను దార్లను తొలగించి అర్హులైన వారికి మంజూరు చేయాలి**

**జిల్లాలో ఉన్న 487 చేయూత పింఛన్ దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





చేయూత పెన్షన్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ డైరెక్టర్ గోపాల్ రావు

**వనపర్తి ప్రతినిధి, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ద్వారా అందిస్తున్న చేయూత పింఛన్లు ప్రామాణికం లేకుండా కేవలం బొటన వేలు సంతకంతో ఇవ్వరాదని దీని ద్వార కొన్ని సార్లు అవకతవకలు జరిగే ప్రమాదం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేయూత పింఛన్ల దరఖాస్తులు ఎలా పరిష్కరించాలి, చేస్తున్న లోటుపాట్ల పై అవగాహన కల్పించేందుకు శుక్రవారం హైదరాబాద్ నుండి వచ్చిన అడిషనల్ డైరెక్టర్ గోపాల్ రావు కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఎంపీడీఒ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రెటరీలు వార్డు ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్క వనపర్తి జిల్లాలో 73 వేల మంది లబ్ధిదారులకు రూ. 17 కోట్లు నెలకు చేయూత పెన్షన్లు - మిగతా4లో..

## ప్రతీ నిరుపేదకు ఇళ్ళు కట్టిస్తాం

**నేను మీ బిడ్డను.. మంత్రి వాకిటి శ్రీహరి**



మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త:** మక్తల్ నియోజక వర్గంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ఇల్లు కట్టుకోలేని బీద పరిస్థితిలో ఉన్న వారికి, బరకం కప్పుకున్న వారికి, పేదింటి వారికి సొంత ఇంటి కల నెరవేరాలనే ఉద్దేశంతో మక్తల్ పట్టణ కేంద్రంలో ARM మినీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి అందజేశారు. మంత్రి తో పాటు కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, మీ ఇండ్ల నిర్మాణం ఎంత త్వరగా ప్రారంభిస్తారో అంత త్వరగా మీకు మీ అకౌంట్లో బిల్లులు పడతాయని ఒకవేళ మీకు బిల్లులు పడని ఎడల అవసరమైతే నా ఇల్లు అమ్మైనా మీ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసే బాధ్యత నాది అని మంత్రి అన్నారు. నేను ఈరోజు మీ ముందు ఈ స్థాయిలో నిలబడి మాట్లాడుతున్న అంటే నాపైన మీరు చూపించినందుకు ప్రేమ ఆదరాభిమానాలకు నేను నిరంతరం మమేకమై పనిచేస్తానని -మిగతా4లో..

## ఇసుక తరలింపును అడ్డుకున్న రైతులు

- ఎనిమిది వేల ఎకరాలు ఎడారిగా మారే ప్రమాదం...
- మాగనూర్ వగుపై చెక్ డ్యాంలు నిర్మించాలని రైతుల డిమాండ్...

**మాగనూర్, జూన్ 27 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పనులకు అవసరమైన ఇసుకను మాగనూర్ మండల కేంద్రంలో అధికారుల సహాయంతో తరలించేందుకు కాంట్రాక్టర్ శుక్రవారం ప్రయత్నించారు. వాగులో హిటాచితో ఇసుకను టిప్పర్‌కు నింపుతుండగా గమనించిన మాగనూర్ రైతులు అక్కడికి చేరుకొని, ఇసుకనే మాకు జీవనధారమని, ఇసుకను తరలిస్తే రైతులను చంపినట్టేనని ఇసుక తరలింపును రైతులు అడ్డుకున్నారు. ఎమ్మార్వో నాగలక్ష్మి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలతోనే అనుమతులు ఇచ్చామని రైతులు అడ్డుకున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. కాంట్రాక్టర్ ఇసుక తరలింపును వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. మాగనూర్ మండలంలో ఇసుక తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని ఎమ్మార్వో కు రైతులు వినతి పత్రం అందించారు.

**మాగనూర్ వాగు 22 కిలోమీటర్లు ప్రవహిస్తుంది...**

సంగంబండ చిట్టెం నర్సి రెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నెరడగం నుండి మాగనూర్ పెద్దవాగు దాదాపు 22 కిలోమీటర్ల ప్రవహించి మందిపల్లి గ్రామం వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. వాగుపై ఆధారపడి రైతులు -మిగతా4లో..



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగలక్ష్మి

## బిల్లు ఇప్పించి న్యాయం చేయండి

**మస్తీపూర్ హైస్కూల్ ముందర బాధిత కుటుంబం నిరసన**

**అమరచింత, జూన్ 27,ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామం లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన శాల నిర్మాణం చేశానని 18 లక్షల 50 వేలు బిల్లు రావాలని అనేకమార్లు అధికారులకు, ఎమ్మెల్యేకు తెలిపిన పట్టించుకోకపోవడంతో శుక్రవారం మస్తిపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ముందర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమం సందర్భంగా హై స్కూల్ విద్యార్థులకు భోజనశాల నిర్మాణానికి అప్పుచేసి భోజనశాల నిర్మాణం చేశానని బిల్లు కోసం అనేకమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటిక రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి పట్టించుకోని మాకు బిల్లు ఇప్పించాలని వారు కోరారు. విద్యార్థుల భోజనశాల నిర్మాణం కోసం 18 లక్షల 50 వేలు బిల్లు వారంలోగా ఇవ్వకుంటే విద్యార్థుల భోజనశాల గదికి తాళం వేస్తానని ఆయన తెలిపారు.



జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల దగ్గర బిల్లు ఇప్పించాలని బాధిత కుటుంబం నిరసన

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక

**భూత్పూర్,జూన్ 27,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులు భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో చురుకుగా సాగుతున్నాయి.కార్యాచరణలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 10వార్డుల లో అభివృద్ధి పనులకు పట్టణ మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో అధికారులు,సిబ్బంది ఈ నెల రెండో తేది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పకడ్బందీగా అమలు చేస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం పదోవార్డు కమిషనర్ నూరుల్ నజీబ్,స్వచన సర్వేచ్ఛన్ ఇంచార్జి శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది రోడ్లు,డ్రైనేజీలను శుభ్రం చేశారు.



పదోవార్డులో వంద రోజుల కార్యాచరణ ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ తదితరులు

## కొంకనోని పల్లె గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**ఎంపీడీవో సిబ్బందికి సిపిఐ వినతి పత్రం**

**అమరచింత జూన్ 27, ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని కొంకనోని పల్లె గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల ఎంపీడీవో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామ నాయకులు అంజి, శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామంలో డ్రైనేజీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేకమార్లు అధికారులకు డ్రైనేజీ నిర్మాణాల కోసం వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు నిర్మించాలని గ్రామంలో ఇండ్లపైనే విద్యుత్తు వైర్లు ఉండడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యుత్తు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ఇంటి పై ఉన్న విద్యుత్తు లైన్లను మార్చాలని వారు విద్యుత్తు అధికారులను కోరారు. అలాగే గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు పెన్షన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజు వీరితోపాటు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఉన్నారు.



అమరచింత మండలంలోని కొంకనోని పల్లె గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో సిబ్బందికి సిపిఐ వినతిపత్రం

## రెండు రోజుల పాటు మక్తల్, దేవరకద్ర, నారాయణపేటకు మిషన్ భగీరథ నీళ్లు బంద్

**దేవరకద్ర, జూన్ 27 ప్రభాతవార్త:** రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్నెంకొండ నుండి నారాయణపేటకు పోయే మార్గంలో మరికల్ వద్ద మిషన్ భగీరథ పైప్లైన్ రెండు చోట్ల లీకేజీలు ఏర్పడినవని , లీకేజ్‌కి చెందిన పైపులను తీసేసి కొత్త పైపులను మార్చడం కోసం శుక్రవారం సాయంత్రం 8 గంటల నుండి ఆదివారం ఉదయం 8 గంటల వరకు మొత్తం 36 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఈ మరుమత్తుల కారణంగా దేవరకద్ర, నర్వ, మరికల్ ,ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా నీటి సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. అలాగే కౌకుంట్ల చిన్నచింతకుంట, మక్తల్, ధన్వాడ మండలాలకు పాక్షికంగా నీటి సరఫరా నిలిపివేయబడుతుందని, మొత్తం 245 గ్రామాలు మూడు మున్సిపాలిటీలకు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## కనీస సామర్థ్యాల సాధనకు దృష్టి

**దేవరకద్ర జూన్ 27 ప్రభాతవార్త:** సర్కారు బడుల విద్యార్థుల కోసం లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపి)ను ఆగస్టులో ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకుగాను శుక్రవారం దేవరకద్ర మండలం డోకూరు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు కనీస సామర్థ్యాల సాధించడమే ఈ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ ఏడాది ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంకు విద్యాశాఖ రూపకల్పన చేసింది. ఏం చదివారో, ఏం నేర్చుకున్నారో, చెప్పలేని పరిస్థితుల నుంచి విద్యార్థులను గట్టెక్కించేందుకు ఈ ప్రోగ్రాంకు విద్యాశాఖ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ స్థాయి నిర్ధారణ పరీక్షలు ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించి, మూల్యాంకనం చేసి, వచ్చే నెల 15వ తేదీ వరకు ఆన్లైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నిర్ధారణ స్థాయి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ అనురాధ

## మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్**

**అమరచింత జూన్ 27, ప్రభాతవార్త:** దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కూతుబ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో చేపట్టబోయే అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి గోడపత్రికలను కలిసి విడుదల చేశారు. జూలై రెండవ తేదీన అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ కార్యక్రమానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని తిరోగమన దిశగా తీసుకెళ్లే మోడీ విధానాలను ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ ప్రతిష్టతను సార్వభౌమత్యాన్ని దెబ్బతీసే విధంగా మోడీ చర్యలు ఉన్నాయని ఆరోపించారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే మోనం వహించడం కని ప్రశ్నించారు. ఈ చర్యలను ఖండిస్తూ ఏఐఓఎఫ్ పిలుపునిచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుతుబ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైబు ఉదయ్ చేతన్ ప్రణీత్ పాల్గొన్నారు .




మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. డి కుతుబ్

# తప్పుడు ప్రచారాలు చేయడం బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోటి రూపాయలు మంజూరు : దేవరకద్ర, వనపర్తి, ఎమ్మెల్యేలు

**దేవరకద్ర, జూన్ 27 ప్రభాతవార్త:** జూరాల ప్రాజెక్టు గురించి పని పాట లేని బిఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇష్టం వచ్చినట్లు రేపే ప్రాజెక్టు కూలిపోతుందని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మరియు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ను బద్నామ్ చేసేందుకు, బిఆర్ఎస్ కరపత్రిక నమస్తే తెలంగాణ పత్రిక తప్పుడు రాతలు రాసింది అన్నారు. జూరాల ప్రాజెక్టు నిర్మాణంను కాంగ్రెస్ హయంలో 1981లో ప్రారంభిస్తే 1995లో ప్రాజెక్ట్ పూర్తి అయిందన్నారు. 62 గేట్లతో నిర్మించిన ప్రాజెక్టు జూరాల ఇప్పటికీ చెక్కు చెదరలేదు. బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడటానికి సబ్జెక్ట్ లేక, జూరాల గేట్ల అంశాన్ని గోరంతది కొండంత చేసి చూపిస్తున్నారు. పని పాటా లేకుండా ఖాళీ తిరుగుతున్న కేటీఆర్ వాస్తవాలకు సంబంధం లేకుండా, ఏదీ దొరికితే దాన్ని ట్విట్టర్ లో పెట్టి శునకానందం పొందుతున్నాడు. వాస్తవాలు తెలుసుకోకుండా, క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా ప్రకటనలు గుప్పిస్తూ ప్రభుత్వాన్ని బదులామ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. జూరాల పైన మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని ఎమ్మెల్యే అన్నారు. జూరాల ప్రాజెక్టు గేట్లు తుప్పు పట్టినట్లు 2019 లో బయటపడ్డ, బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. 2021 లో గేట్ల నుంచి పెద్ద ఎత్తున నీళ్ల లీక్ అయిన అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. గేట్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులు 2018 లో 19 కోట్ల అంచనాలతో అధికారులు నివేదికను ప్రభుత్వానికి పంపించారు, అయిన అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. అధికారుల నుంచి ఒత్తిడి తీవ్రంగా పెరగడంతో 2022 లో 11 కోట్లతో టెండర్లు అప్పటి ప్రభుత్వం పిలిచి, చేతులు దులుపుకుంది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 గేట్ల మరమ్మతుల కోసం తక్షణమే కోటి రూపాయలను మంజూరు చేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా వనపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి కృష్ణా ప్రాజెక్టులన్నీ కళకళలాడుతున్నాయి.. సమయానికి ముందే మే నెలలోనే వరద రావడంతో గేట్ల మరమ్మత్తు ఆలస్యం అవుతుంది. మిషన్ భగీరథ కోసం 3.5 టీఎంసీలను నీళ్ల ను నిల్వ ఉంచడంతో గేట్ల మరమ్మత్తులు సాధ్యం కావడం లేదు. అయినప్పటికి ఇప్పటికే నాలుగు గేట్ల మరమ్మత్తులు పూర్తి చేయించాం. జూరాలలో మొత్తం 62 గేట్లు ఉంటే అందులో 8 గేట్లరోప్‌లను మార్చాల్సి ఉండగా అందులో ఇప్పటికే 4 పూర్తి అయ్యాయి. ఏప్పటికప్పుడు జూరాల గేట్ల కు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని, 10 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినా గేట్లకు ఏమీ కాదని ఇంజనీర్లు తెలియజేశారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## పోలీస్ జాగిలాల నూతన గదులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 27 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని, సుభాష్ రోడ్, పత్తి బజార్ కాలనీలోని పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన పోలీస్ జాగిలాల నూతన గదులను శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజ కార్యక్రమం నిర్వహించి ఎస్పీ డాగ్ స్కాడ్ ఇంచార్జ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రెడ్డిచే ప్రారంభింపచేశారు. అనంతరం పోలీస్ జాగిలాలు ఎస్పీకి గౌరవ వందనం చేశాయి. ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ జాగిలాల సౌకర్యార్థం నూతనంగా 6 గదులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ జాగిలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధునాతనంగా గదులను నిర్మించడం జరిగిందని ఈ సదుపాయాల ద్వారా పోలీస్ భద్రత మరియు సామాజిక సేవా సామర్థం పెరుగుతుందని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని పోలీస్ జాగిలాలు పేలుడు పదార్థాలు కనుకొనడం, మర్డర్ కేసులను, మాదకద్రవ్యాలను చేదించడంలో దిట్టా అని, కేసుల ఇన్వెస్టిగేషన్లో పోలీస్ జాగిలాల సేవలను జిల్లా పోలీసులు వినియోగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేపిస్తూ మెను ప్రకారం సరైన డైట్ పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ఐ నరసింహ, సిఐ శివ శంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, మద్దయ్య జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ జాగిలాల నూతన గదులను ప్రారంభిస్తున్న దృశ్యం

## మాజీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు

**భూత్పూర్,జూన్ 27,ప్రభాతవార్త:**భూత్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాతృమూర్తి సత్తూర్ కమలమ్మ ఈ నెల 18న పరమపదించారు.కమలమ్మ దశదినకర్మను భూత్పూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ స్వగృహంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,డాక్టర్ లక్ష్మారెడ్డిలు,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహిమూద్, భూత్పూర్ సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్,ముడా మాజీ డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూషసాయిలు హాజరై మాతృమూర్తిని కోల్పోయిన మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌ను పరామర్శించారు.ఈ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ,మొల్గర నర్సింహులు గౌడ్,రాము రాథోడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం ప్రేమ్‌కుమార్,గడ్డం రాములు,గొడుగు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్,మొహ్మద్ సాధిక్, మొహ్మద్ ఆహ్మద్,మొహ్మద్ యాసిన్,మొహ్మద్ షాకీర్,ఆకుల వెంకటయ్య,ఆగిరి సత్యం,మండి ఆటో వెంకటయ్య,మాల విఠల్‌దాస్ వెంకటేష్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ వెంకటేష్‌గౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,సత్తూర్ సత్తయ్యగౌడ్, గడ్డం యాదయ్య,దొబ్బలి శ్రీశైలంలతో పాటు జర్నలిస్టు యూనియన్ల సభ్యులు గొడుగు వెంకటయ్య,మూడావత్ శంకర్,అర్వ విజయ్‌కుమార్ తదితరులు హాజరై మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాతృమూర్తి సత్తూర్ కమలమ్మకు ఘననివాళులర్పించారు.



సత్తూర్ కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యే ఇతర నాయకులు

## మత ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయరాదు

### కేంద్ర ప్రభుత్వ న్యాయ సహాయ సలహాదారు రఘువీర్ యాదవ్

**మద్దూర్, జూన్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను 2025, సెప్టెంబర్ 30వ తేదీ లోపు నిర్వహించాలన్న హైకోర్టు తీర్పును అఖిలభారత యాదవ మహాసభ స్వాగతిస్తుంది, కానీ స్థానిక సంస్థల ఎన్నికలలో మత ప్రాదిపాదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయరాదని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహాదారు రఘువీర్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజు మద్దూర్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిజంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ముందుగా కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నెల రోజుల సమయం సరిపోతుందని అన్నారు. 42 పెంచకుండా స్థానిక సంస్థలకు వెళితే బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని దీనిపై అన్ని కుల సంఘాలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి బీసీ లందరూ ఏకమవుతామని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కనీసం స్థానిక సంస్థలలో కూడా బీసీల వాటా ఇవ్వరా అని ప్రశ్నించారు, ఓ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లేవు, కింది స్థాయి స్థానిక సంస్థల్లో కూడా పరిపాలన చేయడానికి బీసీలు కనబడడం లేదా అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అంటుంది కానీ మాకు కావాల్సింది మా జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని వివాదాస్పద ప్రకటనలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాం. వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం పై నెట్టి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుకునేనందుకు 73,74 రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డీ6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. ఇప్పటికైనా బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రేపటి నుంచే రిజర్వేషన్ల పెంపు పై కార్యాచరణ మొదలు పెట్టాలని అఖిలభారత యాదవ మహాసభ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు గీతాంజలి వెంకటయ్య యాదవ్, కొడంగల్ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు లాలప్ప యాదవ్, జిల్లా విద్యావంతుల వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నాగులు యాదవ్, మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి సాయికుమార్ యాదవ్, సంఘం నాయకులు ఖాజీపూర్ కృష్ణ యాదవ్, పర్సాపూర్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రఘువీర్ యాదవ్

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**

**ఉప్పునుంతల, జూన్ 27 ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి రఘుపతి రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారుల స్థలాల వద్ద నిర్మాణం కోసం ముగ్గు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ గోపిరెడ్డి వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ గుడ్ల నర్వహరీష్,పరమేష్,కృష్ణ,ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు పెరుమాళ మహేశ్వరి, పార్టీ శ్రేణులు, నాయకులు, పాల్గొన్నారు.

## సన్ షైన్ స్కూల్ అంతర్జాతీయ యాంటీ డ్రగ్ డే




ఆంటీ డ్రగ్స్‌డే లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో సన్‌షైన్‌స్కూల్ అంతర్జాతీయ యాంటీ డ్రగ్‌డే గురువా రం. ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్లకార్డుల పట్టుకొని ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ వరకు వెళ్లి అక్కడ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు.అక్కడి నుండి గ్రౌండ్‌వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి,ప్రిన్సిపాల్ సాధన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల షాపులను తనిఖీ

**ఉప్పునుంతల,జూన్ 27 ప్రభాతవార్త :**మండలంలోని తాడూరు, వెల్టూరు, లత్తిపూర్ గ్రామాల్లో రైతులు సాగు చేసుకున్న పంట పొలాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ పరిశీలించారు. వాతావరణానికి అనుకూలంగా రైతులు పంట పొలాల్లో విత్తనాలు విత్తుకోవాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలోని తాడూరు, వెల్టూరు గ్రామంలో ఉన్న విత్తనాల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు ఎక్కడైనా అనుమతులు లేకుండా విక్రయిస్తే చట్టపరంగా కఠినమైన శిక్ష ఉంటుందని హెచ్చరించారు.నకిలీ విత్తనాలను విక్రయించినట్లు సమాచారం అందితే వెంటనే దాడులు నిర్వహించి పీడీ యాక్ట్ కింద కేసు లు నమోదు చేసి విచారణ జరుపనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**దామరగిద్ద, జూన్ 27 ప్రభాతవార్త :**దామరగిద్ద మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు అనంతమ్మ ఇంటిదగ్గర మం డల అధ్యక్షుడు బాల్ రెడ్డి ముగ్గు వేసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీకే వెంకటప్ప, కాంగ్రెస్ నాయకులు కనికి రెడ్డి, ఖజా మియా, బర్ల ఆనంద్,పిడుగు అంజప్ప, వెంకటరామిరెడ్డి, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### ప్రభుత్వ విద్య సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని (పిడిఎస్ యు) డిమాండ్

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ విద్య సంస్థలలో మోలిక వసతులు కల్పించాలనీ (పిడిఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మోలిక వసతులు కల్పించాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) గోవిందరాజుకు (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యసంస్థలు ప్రారంభమవుతున్న ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఉచ్చలవిడిగా ఫీజులు పరిమిత లేకుండా ఫీజులు పెంచుతున్న పరిస్థితి ఉన్నది. ఒక అడ్మిషన్ ఫీజే క్లాస్ కు సంబంధం లేకుండా 1000 వసూలు చేస్తున్న పరిస్థితుల ఉన్నది. బుక్స్ అన్ని యూనిఫార్మ్లు , టై బెల్టు షూస్ అన్ని స్కూల్ లేదా స్కూల్ ముందు షాప్ ఓపెన్ చేసి వాళ్లే పరిమితి లేకుండా రేట్ల పెంచి అమ్ముకుంటున్న పరిస్థితి ఉన్నది. ప్రతి సంవత్సరం 3000 నుంచి 5000 దాకా ఫీజులు పెంచుతున్న పరిస్థితి ఉన్నది. దీనిపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఎందుకు లేదు ప్రైవేట్ , కార్పొరేట్ వ్యవస్థకు విద్యాశాఖ అధికారులు ఎందుకు వతస్తు పలుకుతున్నారు. మీ పరవేక్షణ లేకపోవడం వల్ల విచ్చలవిడిగా ఫీజులు పెంచేసి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగే విధంగా ప్రైవేట్,కార్పొరేట్ వ్యవస్థ తయారయిందని ఉన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసిన పరిస్థితి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేస్తామని మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల,సిబ్బంది వివరాలతో కూడిన నోటీస్ బోర్డు ప్రతి స్కూల్ లో ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కార్పొరేటు,ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకలములో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్లు అందించాలి.ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు ప్రైవేట్ విద్యా సంస్థలకు తరలిస్తున్నారనే ప్రచారం జోరుగా నడుస్తున్నది. దీనిపై అధికారుల స్పందన ఎందుకు లేదు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేటు ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రభుత్వ విద్యాసంస్థలలో మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి.జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలో ప్రవేట్, కార్పొరేట్,ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రతినిత్యం పరవేక్షణ ఉండాలని( పిడిఎస్ యు) విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు వైశాలి, కృష్ణ,నవ్య శ్రీ, శిరీష, దత్తు, దాసు, సంతోష్, సంజయ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



డీఈఓతో మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

## వ్యాధిగ్రస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలి

**◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, జూన్ 27 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని క్షయ, మధుమేహం వ్యాధిగ్రస్తుల వైద్యం, ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మధుమేహం, క్షయ తదితర వ్యాధిగ్రస్తులు ఎలాంటి వైద్యం పొందుతున్నారు, వారికి ఇస్తున్న మందులు ఏంటి అనే పూర్తి వివరాలు ఒక పోర్టల్‌లో నిక్షిప్తం ఉండటం వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన రికార్డు చూసి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాప్ ను తయారు చేయించారు. వనపర్తి మెడికల్ హెల్త్ రికార్డు అనే యాప్‌లో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి, దీనిని ఏ విధంగా నియంత్రించాలి అనే విషయాల పై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ యాప్ పై అవగాహన కల్పించుకొని జిల్లాలోని వ్యాధి గ్రస్తుల వివరాలు నమోదు. చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను.సూచించారు. జిల్లా వైద్య అధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, ఈడియం విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

**◆ జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హెచ్చరిక**

**నారాయణ పేట, జూన్ 27 ప్రభాతవార్త :** ఆపరేషన్ ముస్కాన్ 11కి సంబంధించి కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్, జిల్లా బాలల సంరక్షణ విభాగం, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్, మెడికల్ డిపార్ట్మెంట్ మరియు బాలల సంక్షేమ సమితి మొదలైన లైన్ డిపార్ట్మెంట్స్ తో చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ రెస్క్యూ ప్రోగ్రాం లో బాగంగా జూలై 12025 నుండి జూలై 312025 వరకు స్పెషల్ డ్రైవ్ లో ఎవరెవరు ఎలాంటి బాధ్యతలు నిర్వర్తించాలి అనే విషయాలపైన సంబంధిత డిపార్ట్మెంట్స్ కి దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే నెల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంకి సంబంధించి యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయవలసిందిగా అలాగే పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కన్వర్జెన్స్ మీటింగ్‌లో డిఎస్పి లింగయ్య, డిసిఆర్‌బి, లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, బాలల సంక్షేమ సమితి మెంబర్ రాధ, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది

## సీఐటీయు జిల్లా మహాసభలు వాయిదా

**పెబ్బేరు, జూన్ 27 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీలో ఈ నెల 29, 30న జరగనున్న సీఐటీయు వనపర్తి జిల్లా మహాసభలను దేశవ్యాప్త సమ్మెనేపథ్యంలో వాయిదా వేసినట్లు సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. జులై 14, 15 తేదీల్లో నిర్వహించనున్నామని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సీఐటీయు అనుబంధంగా పనిచేస్తున్న కార్మికులు ప్రతి ఒక్కరూ జిల్లా మహా సభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం 8 గంటల పని గంటలను రద్దు చేయాలని చూస్తోందని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చి పని గంటలను పెంచాలని ప్రయత్నం చేస్తోందని అన్నారు. దేశ వ్యాప్తంగా జులై 9న జరగనున్న సమ్మెను అన్ని కార్మిక సంఘాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడమే ప్రధాన ఎజెండాగా మహాసభలు జరుగుతాయని, భవిష్యత్తులో సంఘం తరఫున చేయాల్సిన ఉద్యమాలు, కార్యాచరణ గురించి సభలలో చర్చించడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలిత ప్రాంతాల్లో కార్మికులకు అన్యాయం జరుగుతోందని, చాలా చోట్ల కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను మరింత పేదరికంలోకి నెట్టుతున్నారన్నారు. ఎందరో కార్మికులు చట్టాల గురించి, హక్కుల గురించి ప్రాణ త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న వాటన్నిటినీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తున్నదన్నారు. వాటన్నిటిపై గొంతెత్తి పోరాడి సాధించడమే జులై 9న నిర్వహించే సమ్మె ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, నాయకులు జి. బాలయ్య, ఆర్.ఎన్. రమేష్ పాల్గొన్నారు.

## మాజీ డీఎంహెచ్ఓ అక్రమాలు,ఆస్తులపై సీబీఐకి ఫిర్యాదు చేస్తాం

**◆ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్**

**నారాయణపేట ప్రతినిధి జూన్ 27 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సొంత జిల్లా నారాయణ పేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొడిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం రోజు మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ వైద్య అధికారి అవినీతి, అక్రమ ఆస్తులపై సీబీఐ ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) గా ఉండి తీవ్రమైన అవినీతి, అక్రమాలకు పాల్పడి రెండు సార్లు సరెండర్ అయిన డా" సౌభాగ్య లక్ష్మికి మళ్ళీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ గా పోస్టింగు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సొంత చుట్టాలు మంత్రులైతే అవినీతి అధికారులకు పోస్టింగులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని, జిల్లాను పూర్తి గా అవినీతిక్రమాలకు అడ్డగా మార్చారని ఆరోపించారు. రాజకీయ అండదండలతో జిల్లాను అవినీతి మయం చేస్తేయ్యకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రజలుగుణపాఠం చెప్తారన్నారు. తక్షణమే అవినీతి అధికారి సౌభాగ్యలక్ష్మినిజిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ బాధ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు.

## మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**ఉట్కూర్, జూన్ 27 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఉట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పీర్ల ఉత్సవ కమిటీ పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ సామరస్యం, సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద, పీర్ల ఊరేగింపు సమయంలో నిర్వాహకులు తో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. సోషల్ మీడియాలో ఒక వర్గాన్ని కించపరుస్తూ వారికి వ్యతిరేకంగా పోస్టులు చేయరాదని అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల ఉత్సవ కమిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరకద్ర, జూన్ 27 ప్రభాతవార్త:** జూరాల ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కొత్తకోట బిఆర్ఎస్పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ జాంగిర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలతో కలిసి మెలిసి పనిచేసే వారి నమ్మకాన్ని పొంది సర్పంచ్, వార్డ్ మెంబర్, ఎంపీటీసి, జెడ్పీటీసిలుగా గెలిపించాలని కోరారు.ముందుగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని పేర్కొన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గతంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మాజీ మంత్రివర్యులు, మాజీ ఎమ్మెల్యేలు కోరారు.

## బాలుడి ప్రథమ చికిత్స కోసం ఎల్ఓసి అందజేత

**పెబ్బేరు, జూన్ 27 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన బి.కార్తీక్ శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర ప్రజారోగ్య సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి 115000/ రూపాయల విలువైన ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు బాధితుడికి ప్రజా భవన్‌లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ పాతపల్లి చంద్రశేఖర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాధికారి ఎర్ర అంజయ్యకు సన్మానం

**వనపర్తి, జూన్ 27 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్యను బెస్ట్ డిఐఈఓగా గుర్తించి అభినందించి సత్కరించడం జరిగింది. ఇంటర్ బోర్డు సెక్రటరీ ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఇచ్చే ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేస్తూ ఇంటర్ బోర్డు కు జూనియర్ కళాశాలలకు వ్యవహరించిన తీరు ఉత్తమ ప్రతిభను కనబర్చారని, ప్రభుత్వ కళాశాలలలో వారంలో ఒకరోజు వీకెండ్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నందుకు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారాన్ని అందిస్తున్నందుకు, ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో చేస్తున్న కృషికిగాను ఈ సన్మానం అభినందిస్తున్నట్లు డిఐఈఓ తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నారాయణపేట టౌన్,జూన్ 27 ప్రభాతవార్త :** నారాయణపేటలో సీనియర్ జర్నలిస్ట్ బీంషన్ రావు సతీమణి నాగమణి (49) గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ పరామర్శించారు. బీంషన్ రావుతో పాటు ఆయన కుమారులు రఘుప్రేమ్, వెంకటేష్ ప్రసాద్ లను ఓదార్చారు. బాధిత కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం నిచ్చాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్ పరామర్శించారు.వారి వెంట ప్రకాష్ బట్టడ్, తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిన ఎమర్జెన్సీ

**◆ మాజీ శాసన మండలి సభ్యులు ఎన్.రామచంద్రరావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్. రామచంద్రరావు

**వనపర్తి రూరల్, జూన్27 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య హక్కులను, వ్యక్తిగత స్వేచ్ఛలను కాల రాసినదే ఎమర్జెన్సీ అని మాజీ శాసన మండలి సభ్యులు ఎన్. రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం శ్రీ లక్ష్మి కృష్ణ గార్డెన్‌లో ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం జిల్లా అధ్యక్షులు డినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనమండలి సభ్యులు ఎన్. రామచంద్ర రావు మాట్లాడుతూ ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం జూన్ 25న జరుపుకుంటారని, 1975 సంవత్సరంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ ఈ రోజును జరుపుకుంటారని, ఆ సమయంలో ప్రజాస్వామ్య హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛలను కాలరాశారని, దానిని వ్యతిరేకిస్తూ నేటికీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగ నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. 1975 జూన్ 25 నుండి 1977 మార్చి వరకు దాదాపుగా 21 నెలలు అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారని, ఈ సమయంలో పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛలను ప్రభుత్వం హరించి వేసిందన్నారు. ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యతను, ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అక్రమాలను, అణచివేతలను ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛల ప్రాముఖ్యతను నొక్కి చెబుతారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ తన ప్రత్యర్థులను జైలుకు పంపిందన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు హరించి వేయబడ్డాయని, ప్రచార, ప్రసార మాధ్యమాలపై ఆంక్షలు అమలు అయ్యాయని, పత్రికలపై ముందస్తు సెన్సార్ షిప్ ప్రవేశపెట్టారని అన్నారు. ఏ వార్త అయినా సంబంధిత ప్రభుత్వ అధికారి ఆమోదిస్తే తప్ప ప్రచురణకు నోచుకోని పరిస్థితి ఏర్పడిందని, ఆర్ఎస్ఎస్‌తో సహా అనేక సంస్థలను నిషేధించారని పేర్కొన్నారు. క్రమశిక్షణ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులపై ఆంక్షలు, నిఘా మొదలైందని, ఇందిరాగాంధీ, ఆమె పాలనకు వ్యతిరేకంగా ఏ చిన్న వ్యాఖ్య చేసినా అరెస్ట్ చేసి జైలులో పెట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రహదారుల విస్తరణ పేరుతో ముందస్తు నోటీసులు లేకుండా ఇళ్లను కూల్చివేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ, మున్నూరు రవీందర్, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, బి.శ్రీశైలం, పురుషోత్తంరెడ్డి, జ్యోతి రమణ, ఏ.సీతారాములు, బండారుకుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతంలో క్రీడా ప్రాంగణం

**◆ పంట సాగు చేస్తున్న రైతులు**




పంట సాగు చేస్తున్న రైతులు

**నవాబుపేట, జూన్27 ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అన్యక్రాంతం పాలవుతున్నాయి. యువత మానసిక శారీరక దృఢత్వం క్రీడలపై ఆసక్తి ని పెంచాలని ఉద్దేశంతో ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసింది. మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణానికి సంబంధించిన భూమిలో గ్రామానికి చెందిన రైతులు చదును చేసి మొక్కజొన్న పంట సాగు వేయడంలో అంతర్యమేముందని ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వ పాలనలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణం ఉన్న 239 సర్వే నెంబర్ గల భూమిలో రైతులు తమ పులమని పంట సాగు చేస్తున్నారు. అయితే ఈ భూమిని అధికారులు పరిశీలించి అన్యాకాంతమైన క్రీడా ప్రాంగణాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని గ్రామస్తులు వాపోతున్నారు. పంట వేస్తున్న రైతులకు అధికారులు పొజిషన్ ఎవరికి ఉందో తేల్చి అటు రైతులకు ఇటు క్రీడా ప్రాంగణానికి న్యాయం జరిగేలా వ్యవహరించాలని అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారి రామదాసును వివరణ కోరగా గతంలో 239 సర్వేనెంబర్ గల సీలింగ్ ల్యాండ్ ను గ్రామానికి చెందిన రైతుకు ఇవ్వగా దాంట్లో మిగులు భూమిని అర్థఎకరం క్రీడాప్రాంగణానికి అధికారులు కేటాయించారు. ప్రస్తుతం క్రీడా ప్రాంగణ భూమిని ఎంక్వయిరీ నిర్వహించి సర్వే చేసి క్రీడా ప్రాంగణాన్ని వెనక్కి తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాటలు సరికాదు

**◆ పాతబజార్ రోడ్డుకు డైవర్షన్ ఉంది**

**◆ బీఆర్ఎస్ జడ్చర్ల టౌన్ ప్రెసిడెంట్ పిట్టల మురళి**

**జడ్చర్ల, జూన్27, ప్రభాతవార్త:** జడ్చర్ల పాత బజార్‌కు భారీ వాహనాలు వెళ్లవు అని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడటం సరికాదని బిఆర్ఎస్ జడ్చర్ల టౌన్ ప్రెసిడెంట్ పిట్టల మురళి అన్నారు. జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి ప్లాన్‌లో పాత బజార్‌కు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బంది లేదని చెప్పారు. అంబేద్కర్ చౌరస్తా దగ్గర డివైడర్ ఓపెన్ ఉంటుందని, రైట్ టర్న్ తీసుకొని వెహికల్స్ వెళ్లొచ్చన్నారు. పాత బజారు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇదే విషయమై ఇప్పటికే పలుమార్లు క్లారిటీ ఇచ్చినా వివాదాస్పదం చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే కూడా పాతబజార్‌కురోడ్డు లేదని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు.

## గోరింటాకు అలంకరణ

**జడ్చర్ల, జూన్ 27 ప్రభాతవార్త :** శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం ఆషాడమాసం తొలి శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు గోరింటాకు అలంకరణలో దర్శనమిచ్చింది. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము అంగరంగ వైభవంగా జరిగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మహిళలందరూ గోరింటాకు పెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు శివ్వరేఖ, గంధం జ్యోతి, సంధ్యారాణి, స్వర్ణలత, పద్మలీల, కొక్కంటి విజయలక్ష్మి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి చంద్రయ్య, ఇతర అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్‌ను పట్టుకున్న రెవెన్యూ సిబ్బంది

**కృష్ణ, జూన్ 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కున్సీ గ్రామ శివారులో రైల్వే బ్రిడ్జి పక్కన డంప్ చేసిన ఇసుకను టిప్పర్‌లో లోడ్ చేస్తుండగా తహసిల్దార్ సిబ్బంది పట్టుకున్నారు. టిప్పర్, లోడ్ చేసే ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించామని, విచారణ జరిపి పూర్తి వివరాలు తెలియపరుస్తామని ఎస్ఐ నవీద్ అన్నారు.

## యువతి అదృశ్యం

**మద్దూర్, జూన్ 27 ప్రభాతవార్త:** ఓ యువతి అదృశ్యమైన సంఘటన మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్సై విజయ్ కుమార్ కథనం ప్రకారంఇలా ఉన్నాయి. నాగంపల్లి గ్రామానికి చెందిన యువతి (18) గురువారం రోజు ఉదయం సుమారుగా 10 గం.ల 30 నిమిషాలకు అమ్మమ్మల ఊరు మొగలమడక వెళ్తానని బయలు దేరి వెళ్లింది అక్కడికి వెళ్లకపోవడంతో యువతి అన్న గజ్జల నరేష్ శుక్రవారం మద్దూర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**జడ్చర్ల, జూన్27, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని పేదలకు సొంత ఇల్లు కలసాకారం త్వరలో నెరవేరుట కోసం శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డు రాజీవ్ నగర్ కాలనీలో కలమ్మ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేశావలి సతీష్ కుమార్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కాటేమోని అనంత కిషన్, మణెమ్మ, సత్తయ్య పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అనూష, అంజి

**వనపర్తి, జూన్ 27 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని, పిల్లిగుండ్ల తాండాకు చెందిన అనూష 18 సంవత్సరాల వయస్సు విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయింది. హైదరాబాదులోని కాసాని వీరేశం అకాడమీలో క్యాంపులో శిక్షణ పొందుతున్న అనూష ఈనెల 23న జరిగినటువంటి ఫైనల్ సెలక్షన్లో తెలంగాణ జట్టు నుండి జాతీయస్థాయికి ఎంపికయింది. ఈనెల 28 నుండి జూలై 1 వరకు ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటుంది. అనూష తో పాటు అబ్బాయిల విభాగంలో మూలమల్ల గ్రామానికి చెందిన అంజి కూడా తెలంగాణ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ ఇద్దరి ఎంపిక పట్ల వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పి. వెంకట్ రెడ్డి అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎంకురుమయ్య, వీరికి అభినందనలు తెలియజేశారు. ఎంపికైన వీరిద్దరిని జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దామోదర్, తిరుపతయ్య, నాగరాజు, వెంకటయ్య, వెంకటేష్ అశోక్ సురేష్ ట్రెజరర్ గోపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు, అంజి అభినందనలు తెలియజేశారు.

## ప్రామాణికం లేకుండా పింఛన్లు ఇవ్వడం సరికాదు

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తదితర పింఛన్లు ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో సరైన నియంత్రణ లేక లబ్ధిదారుడు చనిపోయిన తర్వాత కూడా పింఛను ఇస్తూనే ఉంటారన్నారు. అదేవిధంగా ఎవరైతే చనిపోయిన పింఛను దారిని స్తానంలో వారి స్పౌస్ కు ఇవ్వమని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తొలగించాల్సిన వాటిని తొలగించి కొత్తగా ఇవ్వాల్సిన స్పౌజ్ పింఛన్లు వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిదంగా మరణ ధృవీకరణ పత్రం కొరకు కుటుంబ సభ్యులు దరఖాస్తు పెట్టాల్సిన అవసరం లేదని ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకొని మరణ ధృవీకరణ పత్రం ఇవ్వాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ కమిషనర్లపై ఉందన్నారు. నిబంధనలు తెలియక కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోలేదని పెండింగ్ పెట్టవద్దన్నారు. మరణ ధృవీకరణ పత్రం ఇచ్చేటప్పుడే ఫారం 7 పూరించి ఓటరు జాబితా నుండి మరణించిన వ్యక్తి పేరు తొలగించాలని ఆదేశించారు. జిల్లాలో 487 పెండింగ్ స్పౌజ్ పింఛన్ కేసులు ఉన్నాయని వాటిని పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించాలని రోజువారీగా నివేదిక పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోగ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ గోపాలరావు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంచార్జి యాదయ్య, డిఆర్డిఓ పిడిఉమాదేవి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, పాల్గొన్నారు.

## ప్రతీ నిరుపేదకు ఇల్లు కట్టిస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

అన్నారు. రానున్న రోజుల్లో మక్తల్ అభివృద్ధి రూపురేఖలు మారుస్తానన్నారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో సుమారు 600 కోట్ల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి రూపురేఖలను మార్చి చూపిస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కుమార్, మార్కెట్ వైస్ చైర్మెన్ గణేష్ కుమార్, కట్టా సురేష్, కోళ్ల వెంకటేష్, కావాలి తాయప్ప, నాయకులు కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎంఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి మంజుల

**మహబూబ్‌నగర్, జూన్27, ప్రభాతవార్త:** అంబేద్కర్ కళాభవన్ ఆవరణలో టీఎంఎంఎస్ తెలంగాణ మాదిగ మహిళ సమ్మెక్య జిల్లా ప్రధాన కార్యదర్శిరాలుగా గుమ్మడి మంజుల (శ్రీవల్లి)ను ఎన్నుకున్నారు. టీ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయిపల్లి నర్సింహులు మాదిగ, టీ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాల్ రాజు మాదిగ, నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వల్లి మాట్లాడుతూ దళితులు బడుగు బలహీన వర్గాలు మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా, వారిలో చైతన్యం కలిగించేలా ప్రతి కార్యక్రమంలో ఉంటూ దళితుల బాగు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా అధ్యక్షురాలు విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

## స్నాతకోత్సవ వేడుకలో టాపర్స్‌కి బంగారు పతకాలు అందజేస్తాం

**పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ**

**మహబూబ్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ డిగ్రీ కోర్స్‌లలో 2022, 2023, 2024, 2025 విద్యా సంవత్సరాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు త్వరలో పీయూలో జరిగే 4 వ స్నాతకోత్సవ కార్యక్రమంలోబంగారు పథకాలు అందజేస్తామని, ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, సోషల్ సైన్స్ కామర్స్‌లో 21మందికి, ఫాకల్టీ ఆఫ్ సైన్స్‌లో 27 మందికి, ప్రొఫెషనల్ ఎంబిఏ, ఎంసీఏ, ఫార్మసీలో 14 మందికి, ఫాకల్టీ ఆఫ్ ఎడ్యు కేషన్‌లో 9కి, యూజీ కోర్స్‌లో టాపర్స్ 17 మంది విద్యార్థులకు బంగారు పథకాలు అందజేస్తామని, కాలేజ్ ప్రిన్సిపాల్స్‌కి గోల్డ్ మెయిల్ లిస్టు పంపామని, ఏవైనా అభ్యం తరాలు ఉంటే నాలుగు రోజుల్లో సమాచారం అందించాలని ప్రిన్సిపాల్స్ కు సూచించామని పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ తెలిపారు.

## మొక్కులు తీర్చుకున్న మాజీ ఎంపిటిసి

**ఉప్పునుంతల, జూన్ 27 ప్రభాతవార్త:** టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయన ఆరోగ్యం మెరుగుపడి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తూమండల కేంద్రమైన ఉప్పునుంతల మాజీ ఎంపిటీసీ పాతుకుల సైదమ్మ రామచంద్రయ్య తోపాటు పార్టీ శ్రేణులు బల్మూరు మండలం జినుకుంట కనకాల మైసమ్మ వద్ద దీక్ష చేపట్టారు. అనంతరం అచ్చంపేటఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ఆరోగ్యం మెరుగుపడి ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంతో పని చేస్తున్నారని ఈ సందర్భంగా కనకాల మైసమ్మ వద్ద శుక్రవారం మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ఉప్పునుంతల మండల పార్టీ శ్రేణులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ పాతుకుల సైదమ్మ రామచంద్రయ్య, తోపాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి

**వడ్డేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:** శుక్రవారం వడ్డేపల్లి మండల మహిళ భవనంలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి, రాజోలి మండలాల బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల స్థాయి రివ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వడ్డేపల్లి మండల ఎంఈఓ బి.నర్సింహ హాజరై 2మండలాల్లో పాఠశాలల సమస్యలపై ప్రతి గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు పనిచేయడం మంచి పరిణామం, పాఠశాలను నిత్యం పర్యవేక్షణ చేసి ఉపాధ్యాయులతో విద్య సామర్థ్యాలపై మాట్లాడాలని చెప్పారు. అనంతరం అలంపూర్ శాసనసభ్యులు విజయుడు సమావేశంకు హజరై 2మండలాల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. జూనియర్ కళాశాల మంజూరు కొరకు 2మండలాల బాలల హక్కుల పరిరక్షణవేదిక కమిటి సబ్యులుఅల్లంపూర్ శాసనసభ్యులు విజయుడుకు వినతిపత్రం అందచేశారు. ఈ వేదికలో ఎంవి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హనిమిరెడ్డి, సిఆర్పిఎఫ్ కన్వీనర్లు కాకే సుధాకర్, విక్రమసింహరెడ్డి, ప్రభుదాసు, కొంకల గొల్ల సుధాకర్, కోయిలదిన్నే శేఖర్, గొంగళ్ల దేవేంద్ర, రెండు మండలాల సిఆర్పిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అంబాత్రాయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో**

## విశ్వ సంరక్షణకై లోక కళ్యాణం

**ఉట్కూరు, జూన్27 ప్రభాతవార్త:** ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో అంబాత్రాయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి మాట్లాడుతూ మొదటిసారి పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు. విశేషం గా పూజలు యజ్ఞాలు అభిషేకం అమ్మవారిని దర్శించి అనుగ్రహం పొందండి అన్ని వారాహి మాత నవరాత్రులలో అమ్మవారిని చూసిన దర్శించుకున్న భక్తులకు సిరి సంపదలు కలుగుతాయని అంబత్రాయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆధ్వర్యంలో మొదటిసారి పంచముఖి వారాహిమాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, లోక కళ్యాణార్థమై విశ్వ సంరక్షణకై పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు 18 మంది ఆచారుల చేత 3లక్షల 86 వేల జపము 38వేల 600 దర్పణం 18 వేల వారాహి మాత మూల మంత్రం అవనం కార్యక్రమాలు నిర్వహి స్తున్నా మనీ తెలిపారు, ఈ నవరత్నాలలో అమ్మవారిని దర్శించు కున్న వారికి సర్వ శత్రు నివారణ సర్వ భాదలు నివారణ సర్వరోగ నివారణలతోపాటు సర్వసంపదలుకూడాసిద్ధిస్తాయని తెలిపారు. వైభవంగా నిర్వహిస్తున్నకార్యక్రమానికి భక్తులువిశేషంగాతరలివస్తున్నారని తెలిపారు.

## ఇసుక తరలింపును అడ్డుకున్న రైతులు

మొదటి పేజీ తరువాయి భాగం..

దాదాపు ఎనిమిది వేల ఎకరాలల్లో రైతులు పంటలు పండిస్తున్నారు. రిజర్వాయర్ నిర్మించక ముందు పై నుండి వరద వస్తే ఇసుక కూడా వచ్చేది. రిజర్వాయర్ నిర్మించిన తర్వాత ఇసుకకు అడ్డుకట్ట పడింది. వర్షాలుఅధికంగా వచ్చినప్పుడు మాగనూర్ వాగు ఉధృతంగా ప్రవహించి, ఇసుకతో పాటు వరద నీరు కూడా కృష్ణా నదిలోవృధాగా కలుస్తున్నాయి. వాగులో నీరునిలిపేందుకు ఎక్కడ కూడాగత ప్రభుత్వాలు చెక్‌డ్యాంలు నిర్మించలేదు. ప్రజా ప్రభుత్వం రైతులమేలును దృష్టిలోఉంచుకొని అక్కడక్కడ చెక్ డ్యాములు నిర్మించి, ఇసుకను కాపాడుకోవడం తోపాటు భూగర్భ జలాలు పెంచేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**టీఎస్ఎండిసి నుండి ఇసుక తీసుకోవాలి..** తెలంగాణ ప్రభుత్వం అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆన్లైన్ ద్వారా ఇసుకను సరఫరా చేస్తున్న టీఎస్ఎండిసి నుండి ప్రభుత్వ పనులకు ఇసుకను తరలించాలని రైతులు సూచిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలింపులో అధికారుల పాత్ర కూడా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో మాగనూర్ వాగు నుండి ఇసుక కర్నాటకకు టిప్పర్ల ద్వారా తరలిస్తున్న అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ఎద్దుల బండిలతో ఇసుకను తెచ్చుకుంటున్నారు. సామాన్యుడికి ట్రాక్టర్ కు పర్మిషన్ ఇవ్వని అధికారులు, రాత్రి వేళల్లో అక్రమంగా టిప్పర్ లు వెళుతుంటే అధికారుల పనితనానికి నిదర్శనమని ప్రజలు అంటున్నారు.

## ఇబ్బందులుంటే తెలుపండి

మొదటి పేజీ తరువాయి భాగం..

కోసం ప్రభుత్వానికి ఈ నెల 30 ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట మెడికల్ కలశాల డైరెక్టర్ డా.రమేష్, తెలంగాణ వైద్య మోలిక సదుపాయాల సంస్థ ఈ ఈ రవీందర్ రావు, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా సంపత్ కుమార్ సింగ్వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

## విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి

**రోడ్డు భద్రత మహోత్సవంలో ఎస్ఐ విక్రం**

**నవాబుపేట, జూన్ 27 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ విక్రమ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని చాణిక్య టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత మహోత్సవంలో ఆయన మాట్లాడారు. మైనర్లు ఇంటి యజమానుల వాహనాలు తీసుకొని రోడ్డుపైకి వచ్చే అడ్డదిడ్డంగా నడపకూడదని ఇతర వ్యక్తులకు ప్రమాదానికి కారణం కాకూడదని అలాంటి యువకులపై వారి ఇంటి యజమానిపై చర్యలు తీసుకోబడతాయని వాహనాల రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాణిక్య స్కూల్ యాజమాన్యంతో పాటు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.